ఆంధ్రజ్యోతి



రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల వెల్లువ

- ఇప్పటికే 32 వేల దరఖాస్తుల రాక
- నేటితో ముగియనున్న గడువు
- ఈనెల 30 వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించిన కలెక్టర్

6

శ్రీపాదరావు ఆశయసాధనకు నిరంతరం శ్రమిస్తాం

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

6

- రెస్టారెంట్ల నుంచి టిఫిన్ సెంటర్ల వరకు ఇదే తంతు
- కాలం చెల్లిన పదార్థాల వినియోగం రంగు, రుచికి కెమికల్స్
- తనిఖీ చేయని ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ యంత్రాంగం
- పెరుగుతున్న ఫుడ్‌పాయిజన్ కేసులు

ప్రాణాంతకంగా ఆహార కల్తీ



ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి మిగిలిన మాంసాహారం(ఫైల్)

కోల్‌సిటీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రెస్టారెంట్లు... హోటళ్లు... బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు.. టిఫిన్ సెంటర్లు... ఇలా ప్రతీ చోట నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తుండడంతో ప్రజలకు ప్రాణ సంకటంగా మారాయి. చిన్న పిల్లలు మొదలు వృద్ధుల వరకు జీర్ణాశయ, కాలేయ, హృదయ, కిడ్నీ సంబంధిత వ్యాధులతో సతమతమవుతున్నారు. కొందరు ప్రాణాలే పోగొట్టుకుంటున్నారు. ఆహార పదార్థాలను నాణ్యతను పరీక్షించాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ఆయా మున్సిపాలిటీల హెల్త్, శానిటరీ విభాగం అధికారులు తనిఖీలే మరిచిపోయారు. మున్సిపాలిటీలు వ్యాపారాలు చేసుకునేందుకు ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చి చేతులెత్తేస్తున్నాయి. తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఎక్కడా కూడా తనిఖీలు చేసిన పాపాన పోవడం లేదు. దీంతో ఆహార కల్తీ అనేది సాధారణమైపోయింది.

పెద్దపల్లి జిల్లాలో రామగుండం నగరపాలక సంస్థతో పాటు పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలు ఉన్నాయి. ప్రతీ మండల కేంద్రం నుంచి ప్రతి చిన్న పట్టణాల వరకు డాబాలు, రెస్టారెంట్లు, హోటల్స్, బేకరీలు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బార్‌అండ్‌రెస్టారెంట్లు ఉంటున్నాయి. సాధారణంగా మున్సిపాలిటీల పరిధిలో ఇలాంటి ఆహార పదార్థాలు విక్రయించే వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్స్‌లు మంజూరు చేసే సమయంలో పారిశుధ్య విభాగం పారిశుధ్య నిర్వహణకు సంబంధించి వసతులను పరిశీలించుకోవాల్సి ఉంటుంది. ఫుడ్‌ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ హెల్త్ విభాగం ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. కానీ ఎక్కడా కూడా తనిఖీలు జరుగడం లేదు. పైగా ట్రేడ్‌లైసెన్స్‌లు చెల్లించేందుకు కూడా వ్యాపార సంస్థలు ముందుకు రావడం లేదు.

నిల్వ పదార్థాల విక్రయం...

రెస్టారెంట్లు, బేకరీలు, ఫాస్‌ఫుడ్, బిర్యాణి సెంటర్లలో మూడు నాలుగు రోజుల నిల్వ పదార్థాలను కస్టమర్లకు విక్రయిస్తున్నారు. ప్రతీ రెస్టారెంట్‌లో ఒక ప్రత్యేకమైన రిఫ్రిజిరేటర్‌ను ఏర్పాటు చేసుకుని మిగిలిపోయిన మాంసం, ఇతర ఆహార పదార్థాలను అందులో నిల్వ ఉంచుతున్నారు. కబాబ్‌లు వంటివి మాంసాహార పదార్థాలను రెండు మూడు రోజులు నిల్వ ఉంచి కస్టమర్ల ఆర్డర్ల ప్రకారం వేడిచేసి విక్రయిస్తున్నారు. రంగు కోసం ఆర్టిఫిషియల్ కలర్స్, రుచి కోసం కెమికల్స్ వాడుతున్నారు. రెస్టారెంట్లు, బేకరీల్లో విని యోగించే నూనె, రసాయనాలు, మసాలాలు కల్తీమయంగా ఉంటున్నాయి. ఊరు పేరు లేని నూనెలను ఆహార పదార్థాల తయారీలో వినియోగిస్తుండగా, నాణ్యత లేని మసా లాలను వినియోగిస్తున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేరెన్నికగన్న పలు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలనే విక్రయి స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్‌టీపీసీ సీలోని ఒక రెస్టారెంట్‌లో ఈ తరహా ఆహారం వడ్డించడంతో కస్టమర్లు రెస్టారెంట్ నిర్వాహ కుడితో గొడవపడ్డ ఉదంతం వెలుగు చూసింది. రెస్టారెంట్లలో రెండు మూడుసార్లు కాచిన నూనెను టిఫిన్ సెంటర్ల నిర్వా ్వాకులకు నామమాత్రపు రేటుపై విక్రయి స్తున్నారు. టిఫిన్ సెంటర్లలో నాణ్యత లేని నూనెలను వినియోగిస్తుండడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు.

ప్రాణాలతో చెలగాటం..

మేజర్ గ్రామాల నుంచి నగరాల వరకు ప్రతి చోట బేకరీలు వెలుస్తున్నాయి. కేక్‌లు, బన్‌లు, పఫ్‌లు, బ్రెడ్ ఇతర ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. బేకరీలకు అనుబంధంగా నిర్వహించే ఖార్ఖానాల్లో కల్తీ ఆహార పదార్థాలు, రసాయనాలు వినియోగిస్తున్నారు. ఇటీవల రామగుండం నగర పాలక సంస్థ సిబ్బంది గోదావరిఖనిలోని ఒక బేకరీలో తనిఖీలు చేయగా కాలం చెల్లిన రసాయనాలు, ఇతర పదార్థాలు వినియోగిస్తున్నట్టు గుర్తించి రూ.20వేల అపరాధ రుసుము విధించారు. మార్కండేయకాలనీలోని ఒక

(మిగతా 6వ పేజీలో)

తనిఖీల ఊసే లేదు...

ఆహారాన్ని కల్తీ చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సిందేనని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా కింది స్థాయి యంత్రాంగాలు మాత్రం కదలడం లేదు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఉమ్మడి జిల్లాల వారీగా పోస్టులు ఉండడంతో తనిఖీలకు రావడం లేదు. ఇక మున్సిపాలిటీల్లో శానిటరీ, హెల్త్ విభాగం అధికారులు, కమిషనర్లు తనిఖీలు చేసిన ఊసే లేదు. జిల్లాలోని మున్సిపాలిటీలకు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలే ప్రత్యేక అధికారులుగా ఉన్నారు. అయినా కూడా యంత్రాంగంలో కదలికలు లేవు. అడపాదడప తనిఖీలు చేసి చేతులు దులుపుకుం టున్నారు. కొన్ని మున్సిపాలిటీల్లోనైతే ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చే సమయంలోనే అదనపు వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బీపీ మండల్‌కు ఘన నివాళి

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఓబీసీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల కోసం ఉద్యమించిన బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా బీపీ మండల్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా ఆదివారం నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీపీ మండల్ ఆశయ సాధన కోసం తాము కృషి చేస్తామన్నారు. ఆయన ఆదర్శ స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తగరం శంకర్‌లాల్, బెల్లంకొండ ప్రకాష్‌రెడ్డి, కనవేన శ్రీనివాస్, కుమార్, రాజబాబు, ఆసీఫ్, లక్ష్మయ్య, ఇర్ఫాన్, యాకూబ్, శ్రీకర్‌లు పాల్గొన్నారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు



సుల్తానాబాద్‌లో నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

పెద్దపల్లి రూరల్/సుల్తానాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడ కుల వివక్ష, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం ఆందోళన పేరిట ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో, సుల్తానాబాద్‌లో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు మాట్లాడుతూ సామాజిక సాధన పోరాట కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నీపెల్లి రవిందర్, కమిటీ సభ్యులు ఎండీ ఖాజా, నాయకులు జంగపల్లి నరేష్, అశోక్, సాగర్, శ్రావణ్, ముస్తాఫా, ప్రశాంత్, తాండ్ర అంజయ్య, మాతంగి రాజమల్లు, మల్లేశ్, లక్ష్మణ్, సురేష్, కిరణ్, స్వామి, రాజు, శ్రీను, భరత్, తిరుపతి పాల్గొన్నారు.

స్వల్పంగా కురిసిన వర్షం

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మంథని ప్రాంతంలో ఆదివారం ఉదయం అకస్మాత్తుగా స్వల్పంగా వర్షం కురిసింది. మెరుపులతో కూడిన వర్షం స్వల్పంగా కురియడంతో రైతులు ఆందోళన చెందారు. పంటలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వడ్లు స్వల్పంగా తడిసిపోయాయి. ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



గూడెంలో చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు

ఓదెల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడెం గ్రామంలో విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గూడెంలో కటుకూరి సమ్మిరెడ్డి ఇంటి వైపు వెళ్లేదారిలో సింగిల్ ఫేస్ విద్యుత్ తీగలు తలలకు తగిలే ఎత్తులో ఉన్నాయని ఆరు నెలల నుంచి అధికారులకు మొర పెట్టుకున్నా తీగలను సరి చేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. వరి కోతలు పూర్తయిన తర్వాత గ్రామంలోకి పశుగ్రాసాన్ని తీసుకువచ్చే సమయంలో తీగలు తగిలి అగ్ని ప్రమాదాలు ప్రాణా నష్టాలు జరిగే పరిస్థితి ఉందని గ్రామస్తులు యువకులు తెలిపారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే సరి చేయాలని కోరుతున్నారు.

లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ధర్మారం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌రావుపేట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎంపిపి, కాంగ్రేస్ సీనియర్ నేత పొనుగోటి శ్రీనివాస్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దేవస్థానంలో ధ్వజ స్తంభ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రగుంటపల్లి గ్రామంలోని దుర్గమాత ఆలయాన్ని సందర్శించగా ఆలయ అర్చకులు పొనుగోటికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుర్గమాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పొనుగోటిని శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటానాని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చింతల జగన్ మోహన్‌రెడ్డి, దేవి జనార్ధన్, పాలకుర్తి రాజేశం-రేణుక, దేవి రాజలింగయ్య, దేవి అఖిల్, బొల్లి వంశీకృష్ణ, జనార్దన్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారు పండించిన వరి ధాన్యం మొత్తం ప్రభుత్వం మద్దతు ధరతో కనుగోలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు పదేళ్ల పాటు తాలు పేరిట క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున కటింగ్‌చేసిన విధంగా తమ ప్రభుత్వ హయాంలో రైతన్నలను ఎలాంటి ఇబ్బందులు పెట్టడంలేదన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజను మద్దతు ధరలో ప్రభుత్వం కొనుగోలు చేసి వారి అకౌంట్లలో డబ్బులు వేస్తామదన్నారు. సన్నాలు పండించిన రైతులకు మద్దతు ధరతోపాటు ఐదు వందల రుపాయలు బోనస్ ఇచ్చి మరింతగా ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులందరికి అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు, రెవెన్యూ, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



మంథనిలో ధాన్యం తూకం వేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్ (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఆదర్శనగర్‌లో ఆదివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25ఆర్థిక సంవత్సరంలో 40వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిందని వివరించారు.

రైతులు పండించిన ప్రతి వరిగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. అంతకుముందు కమాన్‌పూర్ మండల కేంద్రంలోని స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి శ్రీధర్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమాన్‌పూర్ గ్రామపంచాయతీ కార్మికులకు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు శ్రీపాధరావు వర్ధంతిని పురస్కరించుకొని షీల్డ్‌ల బహుకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలు యువతకు ఆదర్శం

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఓదెల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలకోసం నిస్వార్థంగా సంఘ సేవలు అందించిన మహనీయులు జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలు నేటి యువతీ, యువకులకు ఆదర్శమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండలంలోని కొలనూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం తోపాటు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన అంబేద్కర్, జ్యోతిబాపూలే, జగ్జీవన్‌రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ మాటూరి రత్నం, కో కన్వీనర్ పల్లె కనకయ్య, ప్రొఫెసర్ మోదంపల్లి సంపత్, సాతూరి అనిల్, దొడ్డే శంకర్, బైరి రవి గౌడ్, మాటూరి వెంకటస్వామి, డిల్లీ శంకర్, మద్దెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





ఓదెల మండలం కొలనూర్, సుల్తానాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

నాటి స్నేహాలు కల్మషం లేనివి

సుల్తానాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): బాల్యంలో గడిపిన రోజులు మరుపురానివని, అప్పటి స్నేహాలు సంబంధాలు కల్మషం లేనివని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1980-81 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని నర్సయ్యపల్లిలోని విజయ గార్డన్‌లో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతు ఈ సమాజంలో స్నేహానికి ఉన్న ప్రాముఖ్యత మరేదానికి లేదని అందరూ సుఖ సంతోషాలతో గడపాలని సూచించారు. ఎమ్మెల్యే విజయరమణారావును నాటి గురువులు సాంబయ్య, రాంచంద్రారెడ్డి, రఘును పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. సమావేశంలో నగునూరి అశోక్‌కుమార్, కొల్లూరు అశోక్, కొలిపాక రవీందర్, బూడిద స్వామి, శ్రీనివాసరావు, భూలక్ష్మీ, విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

కెనాల్ పనులను అడ్డుకున్న గ్రామస్థులు

రామగిరి, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగేపల్లి గ్రామానికి అనుకొని ఉన్న సీ-బ్లాక్‌లో సింగరేణి చేపడుతున్న కెనాల్ ఆధునికీకరణ పనులను ఆదివారం సాయంత్రం గ్రామస్థులు అడ్డుకున్నారు. ఓబీ కుప్పల చుట్టూ గతంలో తీసిన కందకాలకు అదనంగా మరింత లోతు, వెడల్పుగా తొలగించాడాన్ని గ్రామస్థులు అడ్డుకున్నారు. స్థానికుల గృహాల రక్షణ విషయంలో ఆలోచనలు చేయకుండా సింగరేణి సంస్థ కెనాల్ ఆధునికీకరణ పనులు చేపట్టడం ఏమిటని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు పనులు నిలిపివేసి అక్కడి నుంచి తరలివెళ్లినట్లు తెలిసింది. సింగరేణి అధికారులు బాధ్యతారహితంగా, దురుసుగా స్థానికులతో మాట్లాడిన ట్లు స్థానిక మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తెలిపారు.

కేసీఆర్ పాలనను కోరుకుంటున్న ప్రజలు

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



కోరకంటి చందర్‌కు చెక్కును అందజేస్తున్న దళితబంధు లబ్దిదారులు

గోదావరిఖని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా తిరిగి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ కోసం దళిత బంధు లబ్ధిదారులు తమ సొంత డబ్బులు పార్టీకి రెండు లక్షల రూపాయల విరాళాన్ని కోరుకంటి చందర్‌కు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కేసీఆరే మళ్లీ సీఎంగా రావాలని స్వచ్ఛందంగా ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో సకలవర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితబంధు పథకం అమలు చేసి దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌దే అని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు నీరటి శ్రీనివాస్, చింటూ, శ్రావణ్, కొర్రీ ఓదెలు, కోడి రామకృష్ణ, అయిత నాగరాజు, రొడ్డ లక్ష్మీ, శాంత లక్ష్మీ, హరికృష్ణ పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన జనగామ ఆలయం

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): జనగామ త్రిలింగ రాజరాజేశ్వర ఆలయం రెండు రోజులుగా శివనామస్మరణతో మారుమోగుతోంది. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మనాలీ దంపతుల ఆధ్వర్యంలో 30మంది వేద పండితులతో ఆదివారం రుద్రాభిషేకం, హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, స్వామి వారి దివ్యఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.500కోట్ల నిధులను తీసుకురావడం తీసుకురావడం జరిగిందని, ఏడాది లోపు రామగుండాన్ని సుందరంగా తీర్చిదిద్దమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు.

ఇప్పటికే పలు డివిజన్లలో అభివృద్ధి పనులు వేగవం తంగా నడుస్తున్నాయన్నారు. లోకకల్యాణార్థం రెండు రోజుల పాటు రుద్రాభిషేకం నిర్వహించినట్టు చెప్పారు. త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి కొత్త శోభను తీసుకురానున్నట్టు, శివాలయం అభివృద్ధికి ఆరు కోట్ల రూపాయలను కేటాయించాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశానన్నారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శివున్ని దర్శించుకున్నారు. అనంతరం అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఆలయంలో హోమం చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు, భక్తులు

హైవోల్టేజీతో కాలిపోయిన గృహోపకరణాలు

● సుమారు రూ.2 లక్షల నష్టం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండు ప్రాంతంలో శనివారం రాత్రి హైవోల్టేజీ విద్యుత్‌సరఫరా కావడంతో ఇళ్లలోని గృహోపకరణాలు కాలిపోయాయి. సుమారు 20మంది ఇళ్లలోని టీవీలు, ఫ్రీజ్‌లు, ఫ్యాన్లు, ఇతర పరికరాలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.2 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు. ఒక్కసారిగా భారీ శబ్ధం రావడం వల్ల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రాత్రంతా కరెంటు సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ లేకపోవడం వల్ల చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వచ్చిందని బాధితులు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ట్రాక్టర్ దొంగల పట్టివేత

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుట్టపాక గ్రామంలో ట్రాక్టర్ దొంగతనం చేసిన కేసులో ఇదే గ్రామానికి చెందిన ముప్పిడి రమేష్ అలియాస్ రవి, గంగాపురి గ్రామానికి చెందిన దాకమూరి ప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా వాటిని తీర్చుకోవటానికి ట్రాక్టర్‌ను దొంగిలించి ట్రాక్టర్ మెకానిక్‌గా చేస్తున్న ప్రసాద్ ద్వారా అమ్ముకోవటానికి ప్రయత్నించగా తాము పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను, సాతిమగ్రిని స్వాధీన పరుచకొని, వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

గోదావరిపై బ్యారేజీ నిర్మాణాలు జరిగేనా?

- జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయి.. కమ్మునూరులో నిర్మాణాలకు ప్రణాళిక
- 3 టీఎంసీల సామర్థ్యంతో రెండు బ్యారేజీల నిర్మాణాలకు కసరత్తు
- సుమారు రూ.వెయ్యి కోట్ల నిధులతో అంచనా
- పెండింగ్‌లో ప్రభుత్వ నిర్ణయం

జగిత్యాల, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలో గోదావరి నదిపై బ్యారేజీ నిర్మాణాలు జరిగేనా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా మీదుగా వెళ్తున్న గోదావరి నదిపై బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయి,



బీర్‌పూర్ మండలం కమ్మునూరు వద్ద గోదావరి నది

కమ్మునూరు ప్రాంతాల్లో రెండు బ్యారేజీల నిర్మాణాలకు గతంలో కసరత్తులు జరిగాయి. నీటి పారుదల శాఖ అధికారులు గత యేడాది నవంబరు, డిసెంబరు మాసాల్లో క్షేత్ర స్థాయిలో ప్రాథమిక సర్వే నిర్వహించారు. సుమారు 3 టీఎంసీల సామర్థ్యంతో రెండు బ్యారేజీలను రూ.వెయ్యి కోట్ల నిధులతో నిర్మించాలని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. సంబంధిత సర్వే నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు. చిన్న కొల్వాయి, కమ్మునూరు ప్రాంతాల్లో గోదావరి నదిపై ఒక్కొక్కటి మూడు టీఎంసీల సామర్థ్యంతో రెండు బ్యారేజీలను నిర్మించినట్లయితే ఈ ప్రాంతంలో సాగు, తాగు నీటి ఇక్కట్లను శాశ్వతంగా నివారించవచ్చని, పలు ప్రాంతాల్లో పనిచేయని ఎత్తిపోతల పథకాలను సైతం పునరుద్ధరించవచ్చని అభిప్రాయపడ్డారు. జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, రాయికల్, బీర్‌పూర్, సారంగాపూర్, ధర్మపురి, వెల్గటూరు తదితర ప్రాంతాలు గోదావరి పక్కనే ఉన్నా సాగు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి బ్యారేజీల నిర్మాణాలు అవసరమని గుర్తించారు. గతంలోనూ జగిత్యాల జిల్లాకు సాగు నీరు అందించేందుకు ఇరిగేషన్ నిపుణులు హనుమంతరావు ల్యాడర్ సిస్టం ప్రపోజల్స్‌ను అప్పటి ప్రభుత్వానికి నివేదించినట్లు సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఈ ప్రపోజల్స్ ప్రకారం గోదావరి నదిపై బ్యారేజీలు నిర్మించి వాటిపై లిఫ్టులు ఏర్పాటు చేసి నీటిని వినియోగించుకోవాలని సూచించి నట్లు అంటున్నారు. ఇదే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి నాలుగు నెలల క్రితం అప్పటి ఎమ్మెల్సీ



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయి వద్ద గోదావరి నది

తాటిపర్తి జీవన్‌రెడ్డి తీసుకవెళ్లారు. బీర్ పూర్ మండలం కమ్మనూరు, చిన్న కొల్వాయి ప్రాంతాల్లో గోదావరి నదిపై బ్యారేజీలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అప్పటి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రతిపాదనలతో అధికారులు గోదావరి వద్ద ప్రాథమికంగా సర్వే నిర్వహించారు. అయితే రాష్ట్రంలోని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వివాదాస్పదమైన వ్యవహారం చిన్న కొల్వాయి, కమ్మునూరు బ్యారేజీ నిర్మాణాల అంశంపై ప్రభావం చూపిందని నీటిపారుదల శాఖ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో గోదావరిపై బ్యారేజీ నిర్మాణాలకు ప్రభుత్వం ఆసక్తి చూపదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పరిశీలన జరిపి గోదావరిపై బ్యారేజీల నిర్మాణాలపై దృష్టి సారించాలని, ప్రత్యేక ఏజెన్సీ ద్వారా డిటేయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయించాలని రైతులు కోరుతున్నారు.

క్షేత్ర స్థాయిలో ప్రాథమిక సర్వే నిర్వహించాం

-చైత్రు నాయక్, ఈఈ, నీటిపారుదల శాఖ, జగిత్యాల జిల్లా

జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలం కమ్మునూరు, చిన్న కొల్వాయి ప్రాంతాల్లో గోదావరి నదిపై బ్యారేజీలు నిర్మించడానికి కొన్ని నెలల క్రితం ప్రాథమిక సర్వే నిర్వహించాం. సుమారు వెయ్యి కోట్ల రూపాయల అంచనాతో ఒక్కొక్కటి మూడు టీఎంసీల సామర్థ్యంతో రెండు బ్యారేజీలు నిర్మించాలని ప్రయత్నించాం. సంబంధిత సర్వే వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

తప్పిపోయిన వ్యక్తి అస్థిపంజరం గుర్తింపు

ధర్మారం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) మతిస్థిమితంలేక 2023,మేలో తప్పిపోయినవ్యక్తి అస్థిపంజరాన్ని కుటుంబ సభ్యులు గుర్తించారు.మండలంలోని తండాకే గ్రామానికి చెందిన లావుడ్య శ్రీనునాయక్ (68) 2023మే 26న, ఐకేసి సెంటర్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి మతిస్థిమితం లేక తప్పిపోయాడు. కుటుంబ సభ్యులు అతని కోసంవెతికినా ఫలితం లేకపోవడంతో కొడుకు తిరుపతినాయక్ అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం కటికెనపల్లి గ్రామశివారులోని ఊరచెరువులో ఓ ఎముకల గూడు ఉందని తిరుపతి నాయక్‌కు స్థానికులద్వారా సమాచారం అందింది. కుటుంబసభ్యులతో కలిసి కొడుకు తిరుపతి నాయక్ హుటాహుటిన వెళ్లి అస్థిపంజరాన్ని పరిశీలించగా ఎముకల గూడుపైన ఉన్న బట్టల ద్వారా అస్థిపంజరం తనతండ్రి శ్రీనునాయక్‌దేనని గుర్తుపట్టారు. అనంతరం తిరుపతినాయక్ పోలీసులకు సమాచరం ఇవ్వగా కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐతెలిపారు. రెండేళ్లతర్వాత శ్రీనునాయక్ అస్థిపంజరంలభించడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

రామగిరి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వచర్ల గ్రామపరిధిలో శనివారంరాత్రి జరిగిన ప్రమాదంలో ములకల ఆశాలు(48)అనే వ్యక్తి గాయపడగా ఆదివారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. పోలీసులకథనంప్రకారం.. వేములవాడ నుంచి వస్తున్న టీఎస్19హెచ్ 7488 నంబరు గల ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్, కారు శనివారం రాత్రి ఎదురెదురుగా ఢీకొట్టాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న ములకల ఆశాలు తీవ్రంగా గాయపడ్డాడు. ఆశాలును చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించగా ఆదివారం మృతి చెందాడు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చొప్పదండి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి బీసీ కాలనీలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఎస్ఐ సురేందర్ కథనం ప్రకారం.. బీసీకాలనీలో గాజుల కనకలక్ష్మి(55) నివాసం ఉంటుంది. భర్త మృతిచెందడంతో ఒక్కరే ఇంటిలో ఉంటుండగా ఆదివారం ఉదయం కూతురు నాగమణి కాల్ చేయగా ఫోన్ లిఫ్టు చేయలేదు. వెంటనే పక్కింటి వ్యక్తికి ఫోన్ చేసి తన తల్లిని పిలవాలని కోరింది. ఆమె ఇంటికి వెళ్లి చూడగా తలుపులు మూసి ఉన్నాయని, ఎంత పిలిచినా పలకడం లేదని చెప్పింది. వెంటనే కూతురు నాగమణి ఇంటికి వచ్చి చూసేసరికి కనకలక్ష్మి మృతిచెంది ఉంది. మెడలోని పుస్తెలతాడు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

వీణవంక, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): జీవితంపై విరక్తిచెంది క్రిమిసంహారక మందు తాగిన ఓ మహిళ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన అంబాల కాంతమ్మ(59) కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. దీంతో జీవితంపై విరక్తిచెంది ఈనెల 11న క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు హనుమకొండలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడచికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలి భర్త అంబాల పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం..

● చికిత్స పొందుతూ మృతి

చిగురుమామిడి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన తమ్మిశెట్టి లక్ష్మి(75) అనే మహిళ అనారోగ్యంతో ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేళ్లుగా లక్ష్మి అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఇటీవల కాలు విరిగి మంచం పట్టింది. ఇబ్బందులు తాళలేక ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పక్కింట్లో ఉంటున్న కొడుకు వెంటనే ఆమెను చికిత్స నిమ్మిత్తం కరీంనగర్‌కు తరలించాడు. చికిత్స పొందుతూ ఆమె అక్కడ మృతి చెందింది. మృతురాలి కూమారుడు తమ్మిశెట్టి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వివాహిత బలవన్మరణం

తంగళ్లపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన వివాహిత శ్యాగసునీత(45) ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. జిల్లెల్ల గ్రామానికి చెందిన శ్యాగ దేవయ్య, సునీత కులాంతర వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. దేవయ్య వంటలు వండుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో దేవయ్య వంటలు చేయడానికి పంజాబ్ రాష్ట్రానికి వలస వెళ్లాడు. భార్య సునీత కూలి పని చేసుకుంటూ పిల్లలతో జిల్లెల్ల గ్రామంలోనే ఉంటుంది. ఈ క్రమంలో సునీత అనారోగ్యం పాలవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఈ నెల 10వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బంధువులు అప్పటినుంచి సునీత ఆచూకీ కోసం వెతుకుతుండగా ఆదివారం గ్రామ శివారులోని వ్యవసాయ బావి పక్కన గల చెట్టుకు ఉరివేసుకొని కనిపించింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌ను ఢీకొన్న టిప్పర్: ఒకరు మృతి

తిమ్మాపూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అలుగునూర్‌లో బైక్‌పై రోడ్డు దాటుతున్న వ్యక్తిని టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడు మృతిచెందాడు. ఎల్ఎండీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అలుగునూర్‌కి చెందిన వేల్పుల లచ్చయ్య(49) పని నిమిత్తం బైక్‌పై అలుగునూర్ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా వెనకాల నుంచి అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో లచ్చయ్య కిందపడగా తలతోపాటు పలుచోట్ల గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండీ ఎస్సై వివేక్ ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



లచ్చయ్య(ఫైల్)

ద్విచక్రవాహనం, ట్రాలీ ఆటో ఢీ

రామగిరి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికిచెందిన సంతోష్ అనేవ్యక్తి ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. సంతోష్ ద్విచక్రవాహనంపై సెంటినరీకాలనీ వైపు వెళ్తున్నాడు. ఈక్రమంలో వెనకలే వస్తున్న ట్రాలీ ఆటో ఢీకొట్టింది. దీంతో సంతోష్ తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

కాట్రపల్లిలో ఎలుగుబంటి హల్‌చల్

● యువకుడిపై దాడి

హుజూరాబాద్ రూరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఆదివారం ఎలుగుబంటి హల్‌చల్ సృష్టించినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన బాణాల హరీష్ అనేయువకుడు ఉదయం బహిర్భూమికి వెళ్లగా ఎలుగుబంటి అతనిపై దాడిచేసింది. తీవ్రంగా గాయపడిన హరీష్‌ను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో కొద్దిరోజులుగా ఎలుగుబంటి సంచరిస్తుందని, అటవీశాఖాధికారులకు సమాచారం ఇస్తే తుతూ మంత్రంగా వచ్చి వెళ్లారే తప్ప పట్టుకోలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, ఉపాధి పనులకు వెళ్లే మహిళలు ఉన్న దృష్ట్యా వెంటనే ఎలుగుబంటిని అధికారులు పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



గాయపడిన బాణాల హరీష్

అన్నారంలో గ్రామరక్షక దళాల ఏర్పాటు

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

మానకొండూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : వరుస దొంగతనాలతో వణికిపోతున్న అన్నారం గ్రామస్థులు అనే శీర్షికన ఆదివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్పందించారు. దొంగతనాల నివారణకు గ్రామంలో గ్రామ రక్షకదళాలను ఏర్పాటు చేయాలని స్థానికసీఐ లక్ష్మీనారాయణను ఆదేశించారు. దీంతో సీఐ అన్నారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గ్రామయువకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో దొంగతనాలను నివారించడానికి మన ఊరు- మన సంరక్షణ అనే కార్యక్రమాన్ని పోలీసుశాఖ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి గ్రామంలో 18ఏళ్లు నిండిన యువకులు స్వచ్ఛందంగా గ్రామ వలీంటరుగా పనిచేస్తానని ముందుకురావాలని సూచించారు. వారికి టార్చ్‌లైట్లు, కర్రలు, ఐడీ కార్డులను అందజేస్తామన్నారు. ప్రతిరోజు నలుగురు చొప్పున గస్తీ తిరిగినప్పుడు కొత్త వ్యక్తులు తారసపడితే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. వలీంటర్‌గా పని చేసే వారికి ప్రయివేటు ఉద్యోగాలలో అవకాశం లభించేలా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రశంసాపత్రాలను అందజేస్తామన్నారు.



అన్నారం యువకులతో మాట్లాడుతున్న సీఐ లక్ష్మీనారాయణ

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

బోయినపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయపనులు ముగించు కొని ఇంటికివస్తున్న ఓరైతు రోడ్డుప్రమాదంలో గాయపడిచికిత్స పొందుతూ మృతిచెందాడు. బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికిచెందిన ఎర్ర హనుమంతు (68) ఆదివారం ఉదయం వ్యవసాయ పనులకువెళ్లి తిరిగి ఇంటికివస్తున్నాడు. నీలోజిపల్లి సమీపాన హైవేనుంచి ఇంటికి ద్విచక్రవాహనంపై వస్తుండగా వేములవాడ వైపునుంచివస్తున్న కారు ఢీకొట్టింది. ఈప్రమాదంలో హనుమంతు తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులు ఆపాలి

● ఆదివాసీ హక్కుల నేత మల్లన్న



బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): దండకారణ్యంలో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు ఆపాలని, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ఈనెల20న కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాలను ఆదివారం స్థానికప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ.. అడవుల్లోని కోట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తోందన్నారు. వీటికి వ్యతిరేకంగా ఆదివాసీలంతా ఉద్యమించాలని కోరారు. సభకు వక్తలుగా ఎస్ వేణుగోపాల్, పాశంయాదగిరి, గడ్డంలక్ష్మణ్, కూనంనేని సాంబశివరావు, నారాయణరావు, గుమ్మడి నర్సయ్య, కట్ట విశ్వనాథ్, మర్రి వెంకటస్వామి హాజరవుతారని తెలిపారు. అధికసంఖ్యలో ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థి, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వేదిక నాయకులు గుమ్మడి కొమురయ్య, రామిళ్ళ బాపు, ఎరుకల రాజన్న, పొన్నం రాయమల్లు, యాదన్న, చందులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు



రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుంటున్న ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వరుస సెలవులతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వేములవాడకు తరలివచ్చారు. ధర్మదర్శనం, కోడేమొక్కు క్యూలైన్‌లో భక్తులకు సుమారు మూడు గంటల సమయం పట్టింది. ఆలయంలోకి చేరుకున్న భక్తులు రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. శీఘ్రదర్శనం, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని తరించారు.

రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు..

రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం దేవదాయశాఖఅడిషనల్ కమిషనర్ శ్రీనివాస్‌రావు దర్శించుకున్నారు. రాజన్నఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు ఘనస్వాగతం పలికారు. రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకుని స్వామివారి ప్రత్యేకపూజలో పాల్గొనగా అర్చకులు ఆశీర్వచనం గావించగా ఆలయాధికారులు రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. కాగా బీఆర్ఎస్ సీనియర్‌నేత, ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి కుటుంబసభ్యులతోకలిసి రాజన్నను దర్శించుకున్నారు. అర్చకులు ఆశీర్వచనం గావించి ప్రసాదం అందజేశారు.

బాలుడి ప్రాణం తీసిన దారి వివాదం

● చికిత్స పొందుతూ మూడేళ్ల బాలుడి మృతి

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌లో దారి వివాదం ఓ బాలుడి ప్రాణం తీసింది. ఈ నెల 8న కత్తిపోట్లకు గురైన సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కళికోట శివ నేత్ర(3) అనే బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కలికోట వెంకటేశ్ అనే వ్యక్తికి తన అన్న శ్రీనివాస్ కుమారుడు పృథ్వీకి కొన్ని రోజులుగా దారి వివాదం ఉంది. దీంతో పృథ్వీ మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి వెంకటేశ్ కటుంబంపై కత్తులతో దాడి చేయగా మూడేళ్ల బాలుడు శివనేత్ర తీవ్రంగా గాయపడ్డాడు. నిండు గర్భిణీఅయిన ఏంజెల్, వెంకటేశ్‌లకు గాయాలయ్యాయి. తీవ్రగాయాలైన శివనేత్ర స్థానిక ఆసుపత్రిలో ఏడుగురు వైద్యులు చికిత్స చేసి పరిస్థితి విషమించడంతో మెగరుగైన వైద్యం కోసం కరీంనగర్ నుంచి హైద్రాబాద్‌కు తరలించగా అయిదు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో కుటుంబంలో విషాధం నెలకొంది. ఈ కేసులో ఇప్పటికే హత్యాయ త్నానికి పాల్పడిన పృథ్వితో పాటు అరుగురు కటకటాలపాలయ్యారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

తంగళ్లపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం మల్లాపూర్ గ్రామ శివారులో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. గ్రామ శివారులో వ్యవసాయ పొలాల వద్ద పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు దాడులు నిర్వహించి రూ.4,500 నగదు, 4 సెల్‌ఫోన్లు, 2 రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మామిడి పంటకు తెగుళ్లు

● వరుసగా నాలుగో యేడు నష్టం
● సమస్యల్లో రైతులు

చొప్పదండి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మామిడి తోటలకు తెగుళ్ల బెడద తగ్గడం లేదు. వరుసగా నాల్గవ సంవత్సరం కూడా తోటలన్నీ తెగుళ్లబారినపడి రైతులకు నష్టాలు మిగులుస్తున్నాయి. తెగుళ్ల నివారణకు అనేకరకాల క్రిమిసంహారక మందులను పిచికారి చేసినప్పటికీ ఫలితం లేకపోగా, పంట నష్టపోతున్నారు. పెట్టినపెట్టుబడి కూడా రాకపోవడంతో మామిడి రైతులు సమస్యల వలయంలో చిక్కుకున్నారు. ఈసారి కూడా దిగుబడి రాకపోగా మంచిధర పలుకుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మామిడి తోట

● తేనె మంచు పురుగు ఉధృతి..

కొన్నేళ్లుగా మామిడి తోటలకు తేనె మంచు పురుగు ఉధృతి వస్తోంది. పురుగులలో రోగ నిరోధక శక్తి పెరగడంతో రసాయనాలకు కట్టడి కావడంలేదని రైతులు చెబుతున్నారు. వీటికి తోడు బూడిద తెగులు, పండు ఈగ, మంగు తెగులు మామిడి తోటలకు సోకుతున్నాయి. వీటి బారిన పడిన మామిడి పండ్లు నాణ్యత లేకుండాపోయి, మార్కెట్‌లో కొనేవారు కరువైపోతున్నారని రైతులు చెబుతున్నారు. తేనె మంచు పురుగు సోకిన మామిడి కాయలు చెట్టునుంచి కోసిన తర్వాత పాడైపోతుండడంతో కొనుగోలుదారులు గతేడాది విముఖత చూపించారు. ఫలితంగా గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోయారు.

● పెరిగిన పెట్టుబడి.. తగ్గిన దిగుబడి..

తెగుళ్లను అరికట్టేందుకు రైతులు ఈసారి రసాయనాల కోసం అధికంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో పెట్టుబడి బాగా పెరిగిపోయింది. ఇదే సమయంలో దిగుబడి తగ్గిపోయింది. పూత రాలిపోగా వచ్చిన కాయలకు పురుగుల తాకిడితో నాణ్యత కోల్పోయి ధర పలకడం లేదని రైతులు ఆవేదని వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు సరైన సస్య రక్షణ చర్యలు చేపట్టడంతో మామిడికాయ నాణ్యత పెరిగి మంచి ధర పలుకుతోంది. కాగా దిగుబడి తగ్గడంతో మామిడి కాయల కోసం నాగ్‌పూర్ నుంచి కొనుగోలుదారులు రంగంలోకి దిగారు. మామిడితోటల వద్దకు వచ్చి బేరసారాలు చేస్తున్నారు. టన్ను మామిడికి నాణ్యతను బట్టి 20వేల నుంచి లక్ష రూపాయల వరకు చెల్లించేందుకు వ్యాపారులు ముందుకు వస్తున్నారు. మామిడి దిగుబడి తగ్గగా ధరపైకి పోతోందన్నారు. కాగా వరుసగా నాల్గవ ఈ సంవత్సరం పెట్టుబడి కూడా నష్టపోయామని రైతులు చెబుతున్నారు.

ప్రజాధనం నీళ్ల పాలు

- మిషన్ భగీరథ రాకతో రెండు ప్రాజెక్టులను పట్టించుకోని అధికారులు
- తుప్పు పడుతున్న మోటార్లు

గంగాధర, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు రక్షిత నీరందించాలని పదేళ్ల క్రితం 12.20 కోట్లతో ప్రాజెక్టును ప్రారంభించారు. మిషన్ భగీరథ పథకం వచ్చిందని 36 గ్రామాలకు రక్షిత శుద్ధ జలాన్ని అందించిన ప్రాజెక్టును అధికారులు మూలన పడేశారు. 17 కోట్లతో నిర్మించిన మరో శుద్ధ నీటి ప్రాజెక్టు ట్రయల్‌రన్ చేయకముందే వదిలేశారు. లక్షల రూపాయాల విలువైన పెద్ద పెద్ద మోటార్లు తుప్పు పట్టిపోతున్నాయి. మరికొంత సామగ్రి దొంగల పాలవుతోంది. ప్రాజెక్టు పరిసర ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. గంగాధర మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువులో 1999లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీపీడబ్ల్యూఎస్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో నీటిని శుద్ధి చేసేందుకు 60 ఫీట్ల పొడవు, 15 ఫీట్ల వెడల్పుతో నాలుగు బెడ్లను నిర్మించారు. ఫిల్టర్ బెడ్లకు నీటిని పంపింగ్ చేయడానికి చెరువులో చెక్ వెల్ నిర్మించి 20 హెచ్‌పీ సామర్థ్యం ఉన్న మూడు పంపులను ఏర్పాటు చేశారు. ఇందులో రెండు నడిపిస్తుంటే ఒకటి స్టాండ్ బైగా ఉంటుంది. శుద్ధి చేసిన నీటిని మూడు లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న రెండు సంపుల్లోకి పంపిస్తారు. సంపుల్లో 75 హెచ్‌పీ సామర్థ్యం ఉన్న రెండు పంపులతో ఎల్లమ్మ గుట్టపై నిర్మించిన 1.5 లక్షల ఓహెచ్‌ఆర్ ట్యాంకులోకి ఎక్కిస్తారు. ఈ ట్యాంకు నుంచి గంగాధర మండలం 33 గ్రామాలతో పాటు పెగడపల్లి మండలం ఐతుపల్లి, నందగిరి, తిర్మలాపూర్ గ్రామాలకు మంచి నీటిని సరఫరా చేస్తారు. ఇదంతా తొమ్మిదేళ్ల క్రితం నాటి శుద్ధ నీటి పథకంతో ఆయా గ్రామాల్లో మంచినీటిని తాగామని ప్రజలు చెప్పుతున్న మాట.



75 హెచ్‌పీ మోటార్లున్న సంపులు

● ట్రయల్ రన్ చేయకుండానే..

17 కోట్ల ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయకుండానే మూసేశారు. కొడిమ్యాల మండలానికి ఎల్లమ్మ చెరువు నుంచి రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో ఆర్‌ఎస్ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం పనులు పూర్తయినా ట్రయల్ రన్ చేయకుండానే వృథాగా వదిలేశారు. వెరసి జాక్‌వెల్‌లో 15 హెచ్‌పీ సామర్థ్యమున్న మోటర్లు నీటిలోనే తుప్పు పడుతున్నాయి. సంపుల్లో 40 హెచ్‌పీ సామర్థ్యం ఉన్న మూడు మోటర్లు ఉన్నాయో.. లేవో తెలియదని స్థానిక ప్రజలంటున్నారు. నాలుగు ఎంఎల్‌డీ ఫిల్టర్ బెడ్లు పనికి రాకుండా పోయాయి. 60 వేల ఓహెచ్‌బీఆర్ సామర్థ్యం ఉన్న ట్యాంకు వృథాగా ఉంది. ఇక్కడి నుంచి పంపింగ్ చేసి కొడిమ్యాల మండలం చెప్యాలలోని సంపులో నీటిని పోయిస్తారు. అక్కడి నుంచి కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేయాలని ప్రణాళిక సిద్ధం చేసి చెప్యాలలో ఒక సంపు, మోటార్, వాచ్‌మన్ గది, ఓహెచ్‌బీఆర్ ట్యాంకు నిర్మించి వదిలేశారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభంతో 17 కోట్ల ప్రాజెక్టు కనీసం ట్రయల్ రన్ కాకముందే మూసేశారు. దీంతో ఎంతో ఉపయోగకరంగా అధికారులు నిర్ణయించి ప్రజాధనంతో చేపట్టిన ప్రాజెక్టు నిధులు నీళ్ల పాలయ్యాయని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల రక్షిత నీటి శాఖ అధికారులు ఇక్కడికి వచ్చి పరిశీలించినట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రాజెక్టును అధికారులు పరిశీలించి పనికి వచ్చే యంత్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా మారిన వెంకటయ్యపల్లి స్కీం

● విలువైన సామగ్రి దొంగలపాలు

తెలంగాణలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీంతో 12.2 కోట్ల ప్రాజెక్టును పట్టించుకోలేదు. విలువైన పెద్ద పెద్ద మోటార్లు తుప్పుపట్టిపోతున్నా యి. 75 హెచ్‌పీ, 20 హెచ్‌పీ సామర్థ్యం మోటర్లు పదేళ్లుగా పట్టించుకోక పోవడంతో తుప్పు పట్టిపోయాయి. ఇక్కడ నిర్మించిన రూంల్లోని ప్యాన్లు, ఫర్నీ చర్, తలుపులు, ప్రాజెక్టుకు ఉపయోగించిన విద్యుత్ మోటార్లు, విలువైన వైర్లు దొంగలు ఎత్తుకు పోయారు.



దొంగలు ఎత్తుకెళ్లిన తలుపులు



వేసవి తాపానికి చెక్..

● దోసకాయతో బహుళ ప్రయోజనాలు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి) 13: ఎండలు ముదురుతున్నాయి. ఎండల్లో తిరిగి వచ్చాక శరీరం నీరసంగా ఉంటుంది. దోసకాయ తింటే శరీరానికి చలువ చేస్తుంది. దోసకాయల్లో కీరదోస, కూరదోస రెండు రకాలు ఉన్నాయి. దోసకాయలు ఫ్రీ రాడికల్‌లను శుభ్రపర్చుకోవడానికి, రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతాయి. విటమిన్ సి, బీటా కెరోటిన్, మాంగనీస్ ఉన్న దోసకాయలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. దోసకాయల్లో విటమిన్‌ఏ, విటమిన్ బీ12, విటమిన్ బీ6, విటమిన్ సీ, విటమిన్ కె అధికంగా ఉంటాయి. క్యాన్సర్ నిరోధకంగా ఉపయోగపడుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారించడంతో పాటు రక్త పోటును నియంత్రిస్తాయి. జీర్ణ వ్యవస్థను మెరుగు పరిచి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువు తగ్గడానికి సహాయ పడుతాయి. దోసకాయలు తింటే 80 పోషక పదార్థాలు మన శరీరానికి లభిస్తాయి.

వేములవాడలో సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

- ప్రముఖ పురావస్తు పరిశోధకుడు డాక్టర్ శివనాగిరెడ్డి
- శ్రీ భీమేశ్వరాలయంలోని శిల్పాల పరిశీలన



భీమేశ్వర ఆలయంలో శిల్పాలను, శిలాశాసనాలను పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి క్షేత్రంలో సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రముఖ పురాతత్వ శాస్త్రవేత్త డాక్టర్ శివనాగిరెడ్డి అన్నారు. రాజన్న అనుబంధ ఆలయామైన శ్రీభీమేశ్వరస్వామి వారి ఆలయంలోని శిల్పాలను ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో 9,10వ శతాబ్దానికి చెందిన అపురావ జైన, బద్ధ, హిందూ శిల్పాలను పదిలపరచాలని, వాటిన్నంటినీ శుభ్రపరిచి సైట్ మ్యూజియం ఏర్పాటు చేసి సందర్శకులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భీమేశ్వర ఆలయంలోని దక్షిణ భాగాన తోటలో ఒక మూలన జైన, బౌద్ధ, హిందూ శిల్పాలు, సప్తమాతృకలు, దేవీ శిల్పాలు, శివలింగాలను నిరుపయోగంగా పడేశారని, వాటి ఆలనాపాలనా లేక చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. భీమేశ్వర ఆలయం ముందు గణపతి విగ్రహం, ఒక శిలాశాసనం ఉందని, వాటిని పరిశీలించినట్లు చెప్పారు. శిల్పాలు సుమారు వెయ్యి నుంచి పన్నెండు వందల సంవత్సరాల వయస్సుగలవని, అపురూపమైన శిల్పాలని అన్నారు. శ్రీకేదారేశ్వరాలయం కుంగిపోయిందని, పురావస్తు శాఖ వారితో పునరుద్ధరించాలని సూచించారు. వేములవాడ ఆలయానికి సుమారుగా 15వందల చరిత్ర ఉందని అన్నారు. ఈ బృందంలో ప్రముఖదేవాలయాల స్థపతి సుధాకర్ సింగ్, నాగేంద్రశర్మ ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మెట్‌పల్లిరూరల్, ఏప్రిల్, 13 (ఆంధ్రజ్యోతి): పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన మెట్‌పల్లి రూరల్ మండలం వేంపేట గ్రామానికి చెందిన గట్లవంశీ(24) అనే యువకుడు ఆదివారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. బంధువులు, గ్రామస్థులుతెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గట్ల సత్యంకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడైన గట్లవంశీ గోదావరిఖనిలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈనెల6న పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్నేహితులు గమనించి ఆసుపత్రికి తరలించగా నిజామాబాద్ లోని ఓప్రైవేట్‌ఆసుపత్రిలో ఆదివారం చికిత్సపొందుతూ మృతిచెందినట్లు బంధువులు తెలిపారు.



వంశీ (ఫైల్)

సింగరేణి రిటైర్డ్ కార్మికుడి మృతి

పెద్దపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఓదెల మండలం కొలనూర్ గ్రామానికిచెందిన సింగరేణిరిటైర్డ్ కార్మికుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. పెద్దపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొలనూర్‌కుచెందిన సింగరేణిరిటైర్డ్‌కార్మికుడు గడబోయిన మొండయ్య (69) ద్విచక్రవాహనంపై ఏప్రిల్7న పెద్దపల్లికి వస్తుండగా పెద్దబొంకూర్‌శివారులో ద్విచక్రవాహనం అదుపుతప్పి గాయాలపాలయ్యాడు. అతన్ని పెద్దపల్లి ఆసుపత్రికి తరలించి మెరుగైనవైద్యం కోసం కరీంనగర్, అక్కడినుంచి హైదరబాద్ తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి భార్య శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

అకాల వర్షం..తడిసిన ధాన్యం



రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అకాల వర్షం కురిసింది. దీంతో గ్రామంలోని పలు కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన వరిధాన్యం వర్షంతో తడిసి ముద్దయింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. - రాయికల్

మరమ్మతుకు నోచుకోని చేతిపంపు

మానకొండూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారం గ్రామంలో చేతిపంపు చెడిపోయి మూడునెలలు దాటినా మరమ్మతులకు నోచుకోవడం లేదు. వేసవి ప్రారంభంలోనే చేతిపంపు చెడిపోవడంతో గ్రామస్థులు నీటికి నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా నీటిసరఫరా సక్రమంగా జరగడం లేదని చేతి పంపులపైనే ఆధారాపడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. మూడు నెలలుగా చేతిపంపు చెడిపోయిందని అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చేతిపంపు మరమ్మతు చేపట్టి దాహార్తిని తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.



అన్నారంలో మరమ్మతుకు నోచుకోని చేతిపంపు

వేములవాడలో కలకలం

● యువకుడి దారుణ హత్య ● వైరల్‌గా మారిన వీడియోలు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురైనట్లు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి అనుసంధాన గ్రామమైన పోచెట్టిపల్లి గ్రామానికి చెందిన చెట్టిపల్లి పర్శరాములు(37) అనే యువకుడు పట్టణంలోని కోనాయపల్లి శివారులో కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఓ వ్యక్తి వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ ఫంక్షన్‌హాల్ వంటగది పైఅంతస్తులో పర్శరాములును దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి పోలీస్ బృందంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడు పర్శరాములుకు భార్య కల్యాణి, కూతురు, కుమారుడు ఉన్నారు. పర్శరాములతో సంబంధం వున్న ముగ్గురు వ్యక్తులు సోషల్ మీడియాలో రక్తపు మరకలు ఉన్న రెండు గొడ్డళ్లు, ఒక కత్తితో మా జోలికి వస్తే ఇట్లుంటది అంటూ హెచ్చరించినట్లు వీడియోలో ఉంది.

గంజాయి స్మగ్లింగే ప్రాణం తీసిందా?

పర్శరాములకు గంజాయి అమ్మే వ్యక్తులతో పరిచయాలు ఉన్నాయని, అతను కూడా గంజాయి చాటుగా విక్రయిస్తాడని వేములవాడ పట్టణంలో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే వారి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, ఆ గొడవలు హత్యకు దారితీసినట్లు తెలుస్తోంది. పర్శరాములు నిజంగానే గంజాయి స్మగ్లింగ్ చేస్తాడా, లేక గంజాయి స్మగ్లింగ్ చేసే వ్యక్తులతో సంబంధాలు ఉన్నాయా, లేకుంటే హత్యకు మరేదైనా కారణం ఉందా అని పోలీసులు విచారణ చేపట్టారు.



చెట్టిపల్లి పర్శరాములు (ఫైల్)

ప్రారంభమైన తునికాకు సేకరణ

- అడవుల బాట పడుతున్న గిరిజన కూలీలు
- నెల రోజుల పాటు ఉపాధి



తునికాకు కట్టలు కడుతున్న గిరిజనులు

రుద్రంగి ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి సంవత్సరం వేసవిలో గిరిజనులు ప్రకృతి సంపదగా భావించే తునికాకు సేకరణ పనులు ప్రారంభమయ్యాయి. రుద్రంగి మండలం లోని మానాల చుట్టూ ఉన్న గిరిజనతండాల్లోని ఆటవీపరిధిలో తునికాకు సేకరణకు వేకువజామున లేచి పిల్లలు, పెద్దలు తేడాలేకుండా ప్రతి ఒక్కరూ అడవిబాట పడుతారు. ఉదయం9 గంటల వరకు తునికాకు సేకరించి ఇళ్లకు చేరుకుంటున్నారు. అనంతరం సేకరించిన ఆకును ఇంటి ముందు ఉన్న చెట్ల నీడలో కూర్చొని ఆకులను కట్టలుగా కడుతారు. కట్టలను కొద్ది రోజులపాటు ఆరబెడతారు. 50ఆకులు గల కట్టకు కేవలం రూ.2 ఇస్తుండటంతో కూలీ కూడా పడటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా రవాణాసౌకర్యం లేకపోవడంతో ఎడ్లబండ్లు, కాలినడకన అడవుల్లోకి వెళ్లాల్లి వస్తోంది. మరోవైపు వన్య మృగాల భయం కూలీలను వెంటాడుతోంది. గ్రామాల చుట్టుపక్కల ఉన్న బీడు భూములు వ్యవసాయ భూములుగా మారడంతో అడవుల్లోకి వెళ్లక తప్పడం లేదు. తునికాకు సేకరణకు సంబంధించి ముందస్తుగా ప్రూనింగ్ (కొమ్మ కొట్టించడం) చేయలేదు. అడవుల్లో లోనికి వెళితేగాని ఆకు దొరికే పరిస్థితి లేదు. తునికాకు సేకరణ పనులతో కూలీలకు సూమారు నెల రోజుల పాటు పని లభిస్తుంది.

● అడవిలో ఐదు, ఆరు కిలోమీటర్లు నడవాల్సి వస్తుంది

- భూక్య రేనా, గైదిగుట్ట తండా

తెల్లవారుజామునే బయల్దేరి వెళ్లి అడవిలో ఐదారు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. కాలినడక వెళ్లడం వల్ల అలసటతో ఆకులు కోయలేక పోతున్నాం. ఉదయం 10 గంటల దాకా తెంపిన ఆకుల మూటలతో తిరిగివచ్చి ఇంటిల్లిపాది పొద్దంతా కూర్చొని ఆకులుపేర్చి కట్టలు గట్టి ఆరబెడుతున్నాం.



● శ్రమకుతగ్గ ఫలితం లేదు

- భూక్య సునీత, గైదిగుట్ట తండా

ఉదయం అడవులోకి వెళ్లికి చెట్ల వెంట తిరిగి తునికి ఆకులను సేకరిస్తున్నాం. ఎంతో శ్రమకోర్చి కట్టలు కట్టి విక్రయిస్తే 50 ఆకులు గల ఒక్కో కట్టకు రూ. 2చెల్లిస్తున్నారు. పొద్దస్తమానం కష్టపడ్డా 150 కట్టలు దాటడం లేదు. రోజువారి కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. దినమంతా పనిచేస్తే రూ. 300 కూలి వస్తుంది.



భక్త జనసంద్రంగా కొండగట్టు

- అంజన్నను దర్శించుకున్న లక్షకు పైగా భక్తులు
- ముగిసిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

మల్యాల, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయస్వామి సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. శుక్రవారం ప్రారంభమైన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం అర్ధరాత్రి దాదాపు లక్ష వరకు దీక్షాపరులు కొండపైకి తరలిరావడంతో అంజన్న పరిసరాలు కిక్కిరిశాయి. రామనామంతో కొండగట్టు గిరులు పులకించిపోగా, ఆలయ పరిసరాలు కాషాయమయంగా మారాయి. తండోపతండాలుగా దీక్షాపరులు తరలిరావడంతో ఘాట్‌రోడ్డు, మెట్ల మార్గం, దిగువ కొండగట్టు, దొంగలమర్రి ప్రాంతం భక్తులతో రద్దీగా మారాయి. దీక్షవిరమణ మండపంలో మాలవిరమణ చేసిన భక్తులు అంజన్నను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు, దీక్షాపరులు తిరుగుపయనమయ్యారు. శనివారం అర్ధరాత్రి కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ ఇతర అధికారులతో పాటు ఈవో శ్రీకాంత్‌రావు, సీఐ నీలం రవి, పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.



జపం చేస్తున్న భక్తులు



కొండగట్టు ఆలయ ఆవరణలో భక్తజనం

● ఉత్సవాలు విజయవంతం

కొండగట్టులో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అన్ని శాఖల అధికారుల సహకారంతో విజయవంతంగా ముగిశాయని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎప్ప శ్రీనివాస్‌రెడ్డి, ఈవో శ్రీకాంత్‌రావు వేర్వేరుగా తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవాలకు రెండు లక్షలకు పైగా భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నట్లు వారు పేర్కొన్నారు.



భక్తులు సమర్పించిన ముడుపులు



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్



దర్శనం ముగించుకొని తిరిగి వెళ్తున్న భక్తులు

ప్రాణాంతకంగా ఆహార కల్తీ

(3వ పేజీ తరువాయి)

రెస్టారెంట్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయిస్తుండడంతో ఎనిమిదివేల రూపాయల జరిమానా విధించారు. సాధారణంగా బేకరీల్లో పిల్లలు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. నాణ్యత లేని ముడి సరుకులతో తయారు చేసి ఆహార పదార్థాలు వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

ఫుడ్ పాయిజన్‌లతో ఉక్కిరిబిక్కిరి...

కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయాలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ముఖ్యంగా ఫుడ్‌పాయిజనింగ్‌కు గురవుతున్నారు. బిర్యాని పాయింట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో కొనుగోలు చేసిన ఆహార పదార్థాలు తినడంతో వారి ఆరోగ్యాలపై తీవ్రప్రభావం పడుతోంది. ఫుడ్‌పాయిజనింగ్‌కు గురవుతున్న వారిలో ఎక్కువగా చిన్న పిల్లలే ఉంటున్నట్లు వైద్యవర్గాలు పేర్కొంటున్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

యైటింక్లయిన్‌కాలనీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రామగిరి మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన రామగిరి నర్సయ్యకు చెందిన మూడు గేదెలు విద్యుగాఘాతంతో మృతి చెందాయి. నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే శనివారం మేత కోసమని మూడు గేదులను వదిలిపెట్టాడు. రాత్రికి యథావిధిగా ఇంటికి వచ్చే గేదెలు శనివారం రాత్రి ఇంటికి చేరుకోలేదు. ఆదివారం గేదెల కోసం గ్రామం చుట్టుపక్కల వెతకగా శివారులోని పొదల్లో మూడు గేదెలు మృతిచెంది ఉన్నట్టు నర్సయ్య తెలిపాడు. ముస్త్యాల పెద్దంపేట గ్రామాల మధ్య ఉన్న 11కేవీ విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగలడంతో గేదెలు మృతి చెందినట్లు నర్సయ్య వాపోయాడు. గేదెల విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని నర్సయ్య తెలిపారు.

రాజీవ్ యువ వికాసానికి
దరఖాస్తుల వెల్లువ

- ఇప్పటికే 32 వేల దరఖాస్తులు
- నేటితో ముగియనున్న గడువు
- ఈనెల 30 వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించిన కలెక్టర్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన దాదాపు 32 వేల మంది మీసేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం తుది గడువు విధించడంతో మరో 3000 వరకు దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని గత నెలలో తీసుకువచ్చింది. ఈ ఎడాది ఈ పథకం ద్వారా



రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సబ్సిడీ రుణాలను ప్రభుత్వం అందజేయనున్నది. ఉపాధి పొందాలనుకునే వారు తాము ఎంపిక చేసుకున్న యూనిట్ అంచనా వ్యయాన్ని బట్టి ప్రభుత్వం సబ్సిడీని అందజేస్తుంది. 50 వేల రూపాయల విలువ గల యూనిట్లకు 100 శాతం సబ్సిడీని అందజేయనున్నారు. ఒక లక్ష రూపాయల వరకు గల యూనిట్లకు 90 శాతం సబ్సిడీ, రెండు లక్షల రూపాయల విలువైన యూనిట్లకు 80 శాతం సబ్సిడీ, మూడు లక్షల రూపాయల విలువైన యూనిట్లకు 70 శాతం సబ్సిడీ, నాలుగు లక్షల రూపాయల విలువైన యూనిట్లకు 60 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం ఒక లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయల ఆదాయం ఉన్నవాళ్ల దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ ఈ నెల ఐదవ తేదీ వరకు ఉండగా, ఆన్‌లైన్ లో పలు సాంకేతిక సమస్యలతో కొంత మంది, ఈ పథకానికి కావలసిన ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందక కొంత మంది దరఖాస్తు చేసుకోలేకపోయారు. దీంతో దరఖాస్తుల గడువు పెంచాలని డిమాండ్ రావడంతో ప్రభుత్వం ఈనెల 14వ తేదీ వరకు గడువు పెంచింది. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా గానీ, ఆఫ్ లైన్ ద్వారా గానీ చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది.

● అర్హులైన వారందరికీ యూనిట్లు..

ఈ పథకానికి సంబంధించి కార్పొరేషన్ల ద్వారా ఎంతమంది లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేస్తారనే విషయమై జిల్లాలకు, మండలాలకు, మున్సిపాలిటీలకు లక్ష్యాలు విధించలేదు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్న కూడా అందులో అర్హులైన వారందరికీ యూనిట్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. దరఖాస్తుల గడువు తేదీ ముగిసిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజికవర్గాల వారీగా దరఖాస్తులను వేరు చేసి మండలాలు, మున్సిపాలిటీలకు పరిశీలన కోసం పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి యూనిట్లను బట్టి ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీ మొత్తాన్ని అంచనా వేయాలని, ఆయా కేటగిరీల్లో సబ్సిడీ పోను మిగతా డబ్బులను బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ రెండో తేదీన మంజూరు పత్రాలను నిరుద్యోగ లబ్ధిదారులకు అందజేసే విధంగా ప్రభుత్వం కార్యాచరణ చేసింది. దీంతో అనేక మంది నిరుద్యోగ యువతి యువకులు యూనిట్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు కావలసిన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం మంథని ప్రాంతంలో పర్యటించనున్నారు. ఉదయం 7.30 గంటలకు మండలంలోని ఎక్లాస్‌పూర్ నుంచి ఖమ్మంపల్లి వరకు రూ. 11.90 కోట్లతోనూ, గంగాపురి నుంచి ఓడేడ్ వరకు రూ. 60 కోట్లతోనూ నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



పోస్టర్ అవిష్కరిస్తున్న పెండ్రి రమ-సురేష్‌రెడ్డి

మంథని, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): వేసవిలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ-సురేష్‌రెడ్డి అన్నారు. స్థానిక ఫైర్ స్టేషన్‌లో ఆదివారం అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆస్తిప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శివశంకర్ వరప్రసాద్, ఎల్ఎఫ్ఎం దేవేందర్, ఎఫ్ఎంలు నరేందర్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

రంగనాయకస్వామి ఆలయంలో పూజలు

సుల్తానాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని నీరుకుళ్ల భూ నీలా సమేత రంగనాయక స్వామి ఆలయంలో ఆదివారం పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పొన్నసేవ చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్య, రాజ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

రామగిరి, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): విధుల్లో బిజీగా గడిపే డాక్టర్స్, సింగరేణి అధికారులు ఆటవిడుపుగా ఆదివారం జేఎన్టీయూలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. జేఎన్టీయూ కళాశాలలోని క్రీడాప్రాంగణంలో గోదావరిఖని వైద్యులు, సింగరేణి రీజియన్ సింగరేణి అధికారుల మధ్య జరిగిన పోటీలో సింగరేణి జట్టు 11 పరుగుల తేడాతో డాక్టర్స్ జట్టు పై విజయం సాధించింది. మ్యాచ్‌లో డాక్టర్ అసోసియేషన్ సభ్యులు దుర్గాప్రసాద్, సత్యంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, సింగరేణి అధికారులు ఆసీఫ్, డీవైపీఎం వంశీ, డాక్టర్ అజయ్, కళాశాల పీడీ పింగిళి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వినోద్



ఎన్నికైన వినోద్, రాజేందర్, సతీష్

పెద్దపల్లి రూరల్/కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మాదూరి వినోద్‌కుమార్ ఎన్నికయ్యారు. వినోద్‌కుమార్ ప్యానల్ వరుసగా మూడోసారి గెలుపొంది హ్యాట్రిక్ సాధించింది. జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్‌లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 552 మంది ఓటర్లు ఉండగా, 514 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్షుడిగా మాదూరి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన కజాంపురం రాజేందర్, కోశాధికారిగా పోలు సతీష్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

గుండె వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): ఇటీవల కాలంలో వయస్సుకు సంబంధం లేకుండా గుండె వ్యాధులతో మరణాలు ఎక్కువ అవుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యుడు నాగరాజు అన్నారు. ఆదివారం 10వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వ్యాధి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఏడాదికోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఉచితంగా 2డీ ఎకో, బీపీ, మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డీఎంఓ హర్షిత్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, ధనాల దుర్గా, బూడిద హరీష్, వెంకటేశం, రాహుల్, హరీష్ పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్‌ల వితరణ

పెద్దపల్లి రూరల్ , ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలకు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొంకటి వినీత్ కుమార్, రామగిరి విజయ్ ఆదివారం రెండు సీలింగ్ ఫ్యాన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మాజీ జిల్లా కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, కొంకటి వంశీ, అమర జ్యోతి పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

కమాన్‌పూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): నేటిబాలలే రేపటిపౌరులని, విద్యతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము అన్నారు. మండల కేంద్రంలో ఆపిల్‌కిడ్స్ పాఠశాల 11వ వార్షికోత్సవం, గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధచూపాలన్నారు. కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి, ట్రస్మా జిల్లా కోశాధికారి ఓదెలుయాదవ్, యూట్యూబ్ స్టార్, ఫోక్ డాన్సర్ వర్షిణి, దేవిలక్ష్మినర్సయ్య, పడాల యాదగిరి, జంగపల్లి అజయ్, ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, జేబా, చామంతి, స్రవంతి, ప్రియాంక పాల్గొన్నారు.

తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): తరుగులేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి, మడిపల్లి, ఇప్పలపల్లి తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎస్సారెస్పీ కాలువలు, హుస్సేన్‌మియా వాగును నమ్ముకున్న రైతుల గుంట భూమి ఎండకుండా సాగునీరు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, సీతఆవో కోలేటి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య పాల్గొన్నారు.

శ్రీపాదరావు ఆశయసాధనకు నిరంతరం శ్రమిస్తాం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





మంథనిలో నివాళులర్పిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గోదావరిఖనిలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, ముత్తారంలో నాయకులు

మంథని, ఏప్రిల్ 13: మంథని నియోజకవర్గ ప్రజలందరికి సేవ చేయాలని, విద్య, వైద్య, రవాణా, తాగు, సాగునీరు లాంటి కనీస సౌకర్యాలను కల్పించాలనే అందించాలని జీవితాంతం తపన పడిన తన తండ్రి మాజీ శాసన సభా స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీపాదరావు విగ్రహానికి మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం సీపీ అంబరీష్ ఝా, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా ఆదివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఐలి ప్రసాద్, వొడ్నాల శ్రీనివాస్, శశిభూషణ్‌కాచే, పెండ్రు రమ-సురేష్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, కొండ శంకర్, ముస్కుల సురేందర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

కళ్యాణ్‌నగర్ (ఆంధ్రజ్యోతి): మారుమూల ప్రాంతమైన మంథని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుని అజాత శత్రువుగా నిలిచిన శ్రీపాదరావును ఉమ్మడి జిల్లా ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, కొలిపాక సుజాత, పెద్దెల్లి తేజస్విని, ప్రకాష్, తిప్పారపు శ్రీనివాస్, పాతిపెల్లి ఎల్లయ్య, గడ్డం శ్రీనివాస్, కౌటం సతీష్, మారెల్లి రాజిరెడ్డి, బండి రాము, కొప్పుల శంకర్, కుడుదుల శివ, దాసరి విజయ్, దాసరి ఉమ, పంజా శ్రీనివాస్, తాళ్లపల్లి యుగంధర్ పాల్గొన్నారు.

ముత్తారం(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేషనపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, ముత్తారం మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

రామగిరి(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామయ్యపల్లెలో శ్రీపాదరావు విగ్రహానికి ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పూలమాలవేసి నివాళి అర్పించారు. సెంటినరీకాలనీలోని టిటూ సెంటర్, తెలంగాణ చౌరస్తాలో చలివేంద్రలను ప్రారంభించగా, ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పేదలకు పండ్లు పంపిణీ చేశారు.

సుల్తానాబాద్(ఆంధ్రజ్యోతి): స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద శ్రీపాదరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రరీ జిల్లా చైర్మన్ అన్నయ్యగౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కలువల శ్రీనివాస్, పట్టణ మండల పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్: శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకోని పెద్దపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ బస్టాండ్ వద్ద శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి, సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఎల్ రాజయ్య, గాజుల లక్ష్మీ-రాజమల్లు పాల్గొన్నారు.

ఎలిగేడు (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ యువజన కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, నాయకులు అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, నరహరి సుధాకర్‌రెడ్డి, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీపాదరావు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, శంకర్‌నాయక్, సాగంటి శంకర్, దామోదర్‌రావు, దుర్గాప్రసాద్, దేవనపల్లి చక్రపాణి పాల్గొన్నారు.

పాలకుర్తి (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని బసంత్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్, బసంత్‌నగర్ మాజీ సర్పంచ్ పర్సవేణి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. కన్నాల టోల్ ప్లాజా వద్ద డీసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య చలివేంద్రం ప్రారంభించారు.

కాల్వశ్రీరాంపూర్(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే విజయరమణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలం యోధుడికి ఘన నివాళి



బియ్యం పంపిణీ చేస్తున్న కేపీ రామస్వామి కుటుంబ సభ్యులు

మార్కండేయకాలనీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): కోల్‌బెల్ట్ తొలితరం జర్నలిస్టు, అక్షర యోధుడు కేపీ రామస్వామి వర్ధంతి సందర్భంగా ఆదివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గోదావరిఖని బస్టాండ్ వద్ద ఉన్న ప్రగతి ఆశ్రమంలో జ్యోతిగాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. విఠల్‌నగర్‌లోని అమ్మపరివార్ ఆశ్రమంలో రామస్వామి కుటుంబ సభ్యులు సుభద్ర, కేపీ శ్రీనివాస్, కేపీ రాజ్‌కుమార్ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, దయానంద్‌గాంధీ, చంద్రశేఖర్, జనగామ గట్టయ్య, శ్రీనివాస్ గౌడ్, దండె విజయ్, దబ్బెట శంకర్, తిరుపతి రెడ్డి, రంగు తిరుపతి, కరాటే శ్రీనివాస్, మూల శంకర్ శివ, శ్రీనివాస్, వంశీ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయిలో నిర్వహిస్తున్న వివిధ రకాల క్రీడా పోటీల్లో యువత రాణించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. మండలంలోని హన్మంతునిపేటలో విజ్ఞన్న క్రికెట్ టోర్నమెంట్‌లో కొత్తపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఎమ్మెల్యే విజయరమణరావు ట్రోఫీలు అందించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

కాంతారావు సేవలు చిరస్మరణీయం

ఎలిగేడు, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రజాతంత్ర ప్రగతిశీల కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సమసమాజ స్థాపన కోసం కాంతారావు చేసిన సేవలు చిరస్మరణీయమైనవని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన తానిపర్తి కాంతారావు సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. తానిపర్తి కాంతారావు చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్‌పూర్ బడిపిల్లలు రాసిన ఆటకోయిలలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని కీర్తిశేషులు తానిపర్తి కాంతారావు దంపతులకు అంకితం చేశారు. సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాల పిల్లలు రాసిన కథలను పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమన్నారు. పిల్లల్లో దాగిఉన్న ప్రతిభాపాటవాలను పాఠశాల స్థాయిలోనే గుర్తించి, వెలికితీయాల్సిన అవసరం ఎంతైన ఉందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, కాంతారావు కుమారులు తానిపర్తి సత్యనారాయణరావు, రంగారావు, దామోదర్‌రావు, మహేందర్‌రావు, రవీందర్‌రావు, వెంగళరావు ఆటకోయిలలు పుస్తక సంపాదకులు, కవి రచయిత కూకట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నకలువల గ్రామంలోగల మహామ్మాయి ఆలయాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు ఆదివారం సందర్శించి అమ్మ వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పుష్పలత తదితరులు అమ్మవారిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కట్టా రాజనందం, రాష్ట్ర స్వర్ణకార సంఘం నేత పూర్ణాచందర్, మాజీ సర్పంచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మూలసాలలో ఎల్లమ్మ బోనాలు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూలసాలలో ఆదివారం గౌడ కులస్థుల ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్థులు ఎల్లమ్మ తల్లి పట్నాలు, బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకోని డప్పుచప్పుళ్ల నడుమ ఆలయానికి చేరుకోని మొక్కులు చెల్లించారు. బోనాల జాతరలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏగోలపు సదయ్యగౌడ్ పాల్గొని బోనమెత్తుకోని మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో బాలసాని శ్రీనివాస్ గౌడ్, పులి రవిగౌడ్, బాలసాని రాజయ్యగౌడ్, జక్కుల రాజు, బిజేపి నాయకులు కోయ్యాడ రాజయ్య, రమేష్, దాసరి దేవయ్య, హరికృష్ణ, పురుషోత్తం, శేషగిరి రవి పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఆదివారం పోచమ్మ కొలుపు కన్నుల పండువగా జరిగింది. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, కుల సంఘాల పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైభవంగా యోగానంద లక్ష్మీనర్సింహస్వామి జాతర

జూలపల్లి, ఏప్రిల్ 13. (ఆంధ్రజ్యోతి) మండలంలోని పెద్దాపూర్ గ్రామశివారులో గల శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి జాతర వైభవంగా జరిగింది. ఆదివారం వేకువజాము నుంచే భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు గొట్టె ముక్కుల రవీందర్‌రెడ్డి, రాజబాస్కర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేశారు. మండలంలోని వివిధ గ్రామాలతోపాటు పలు జిల్లాల నుంచి భక్తులు తరలిచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు పూజారులు స్వామివారి ఉత్సవ మూర్తులను మేళతాలల మధ్య తీసుకువచ్చి రథంపై ఆశీనులను చేశారు. స్వామివారి రథాన్ని గోవిందా-గోవిందా భక్తులు లాగారు. జాతర సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి వేర్వేరుగా హాజరు కాగా ఆలయ నిర్వాహకులు, ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే విజయరమణారావుతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమనారావు ప్రత్యేకపూజలో పాల్గొని మండల ప్రజలతో పాటు పెద్దపల్లి నియోజకరవర్గం ప్రజలను చల్లంగా



ఎమ్మెల్యే విజయరమణారావును ఆశీర్వదిస్తున్న అర్చకుడు

చూడాలని స్వామి వారిని వేడుకున్నారు. పలువురు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్ఐ సనత్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మేడారంలో గురువులతో పూర్వ విద్యార్థులు

ధర్మారం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) మండలంలోని మేడారం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 1994-95 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న బడిని చూసి కొంత మంది భావోద్వేదానికి గురయ్యారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను పూర్వవిద్యార్థులు శాలువాలతో సన్మానించారు.

పాలకుర్తి (ఆంధ్రజ్యోతి): మండలం పరిధిలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఇతర ప్రాంతాల్లో ఉంటూ, వివిధ రంగాల్లో స్థిరపడిన నాటి విద్యార్థులు తాము చదువున్న పాఠశాలలో కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, నాటి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.